# మనం కరీంనగర్

జగిత్యాల- రాజన్న సిరిసిల్ల- పెద్దపల్లి -మంచిర్యాల- కొమురంభీమ్

సోమవారం | 27 | మార్చి | 2023 | పేజీలు : 3


## ప్రపంచంలో ఎక్కడా లేని పథకం

# కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్

### మంత్రి గంగుల కమలాకర్

### 156 మంది లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ



కరీంనగర్ బ్యూరో,మార్చి26( మనంన్యూస్): కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ లాంటి పథకం యావత్ ప్రపంచంలోని ఏ దేశంలో, ఏ రాష్ట్రంలో కూడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ దేనని రాష్ట్ర బిసి సంక్షేమ పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు.ఆదివారం కలెక్టరేట్ ఆడిటోరియంలో కరీంనగర్ నియోజక వర్గంలోని కొత్తపల్లి, కరీంనగర్ అర్బన్, రూరల్ మండలాలకు చెందిన లబ్ధిదారులకు కళ్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కొత్తపల్లి మండలానికి చెందిన 43 మంది లబ్ధిదారులకు, కరీంనగర్ అర్బన్ కు చెందిన 86 మంది కి ,కరీంనగర్ రూరల్ మండలానికి చెందిన27 మంది లబ్ధిదారులకు మొత్తం 1కోటి 56 లక్షల18వేల 096/-రూపాయల విలువ గల చెక్కులను మంత్రి లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సమావేశంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కనుమల్ల విజయ, నగర మేయర్ వై సునీల్ రావు, కరీంనగర్ ఆర్ డి ఓ ఆనంద్ కుమార్, ఎంపీపీ తిప్పర్తి లక్ష్మయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డవేణి మధు, జడ్పిటిసి పిట్టల రవి, కో ఆప్షన్ మెంబర్ సాబీర్ పాష, కార్పొరేటర్లు గుగ్గిళ్ల జయశ్రీ, వాలా రమణ రావు, తహసిల్దార్లు సుధాకర్, కార్పొరేటర్లు, సర్పంచులు ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

## ఆడబిడ్డలకు అండగా తెలంగాణ ప్రభుత్వం

### ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్



# ఘనంగా గణపతి హోమం



రాజన్న సిరిసిల్ల, మార్చి 26, (మనం న్యూస్): అఖిల భారత అయ్యప్ప సేవ ట్రస్ట్ తెలంగాణ వారి సహకారంతో సిరిసిల్ల అన్నపూర్ణేశ్వరి ఆలయంలో ఆదివారం గణపతి హోమం ఘనంగా నిర్వహించారు. స్వస్తి శ్రీ శోభకృత్ నామ సంవత్సర చైత్ర శుద్ధ పంచమి సందర్భంగా ట్రస్ట్ ఛైర్మన్ వాకా నాగిరెడ్డి గురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి శబరిమల మాజీ మేల్ శాంతి బ్రహ్మశ్రీ ఎ కె సుధీర్ నాంబ్రూది హాజరైయ్యారు.ఈసందర్భంగా ట్రస్ట్ ఛైర్మన్ వాకా నాగిరెడ్డి వారికి ఘన స్వాగతం పలికారు. తదనంతరం ఉదయం 6 గంటలకు ఆలయ ఆవరణంలో నిర్వహించిన గణపతి హోమంలో 60 జంటలు హోమాలను ఎ కె నాంబ్రూద్రి చేతులమీదుగా జరిపించారు. మధ్యాహ్నం 1 గంటలకు ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. అనంతరం మొట్ట మొదటి సారిగా సిరిసిల్ల పట్టణానికి విచ్చేసిన మేల్ శాంతిని అన్నపూర్ణేశ్వరి ట్రస్ట్ ఛైర్మన్ వాకా నాగిరెడ్డి ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో అఖిల భారత అయ్యప్ప సేవ ట్రస్ట్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు కళ్యాణ్ చక్రవర్తి రెడ్డి, ఎరుకల ప్రకాష్, జలగం అమరెందర్ రావు, అన్నపూర్ణేశ్వరి ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆడబిడ్డల కళ్ళల్లో ఆనందం చూడడమే సీఎం కేసీఆర్ లక్ష్యం

### కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ కౌశిక్ రెడ్డి

జమ్మికుంట, మార్చి 26(మనం న్యూస్) :ఆడబిడ్డల కళ్ళల్లో ఆనందం చూడడమే సీఎం కేసీఆర్ లక్ష్యమని ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. జమ్మికుంట మున్సిపల్ పరిధిలో 30 వార్డులకు గాను 26 వార్డులలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి 67 మంది లబ్ధిదారులకు రూ 67 లక్షల 7వేల772 విలువ గల కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారుల ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేశారు. స్వయంగా ఆయనే లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి శాలువాలతో సన్మానించి చెక్కులు అందజేశారు.

ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజలను ఆదుకుంటున్నారని అన్నారు. సీఎం కేసీఆర్ ఆడబిడ్డలకు మేనమామల పేదింటి బిడ్డల వివాహానికి ఒక లక్ష 116 రూపాయలు అందించి అండగా నిలిచి ఆదుకుంటున్నారని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కురిసిన వర్షాలకు నష్టపోయిన రైతులకు అండగా ఉంటూ ఎకరానికి పదివేల రూపాయలు అందజేయడం జరుగుతుందని దేశ చరిత్రలోనే ఎక్కడలేని



విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులను ఆదుకోవడం జరుగుతుందని కొనియాడారు.కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కెళ్ళపల్లి రాజేశ్వర్ రావు వైస్ చైర్ పర్సన్ దేశిని స్వప్న కోటి మున్సిపల్ కౌన్సిలర్లు పాతకాల రమేష్, శ్రీపతి నరేష్ గౌడ్ ,దేశిని రాధా, సదానందం, మేడిపల్లి రవీందర్, పిట్టల శ్వేత రమేష్, గాజుల భాస్కర్ రావికంటి రాజకుమార్, జిగురు సదానందం ,అల్వాల దీప్తి కిషన్ రెడ్డి ,ఆర్ఐ సంతోష్ ,రెవెన్యూ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీపై వేటు ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు

### రాజ్యాంగ విలువలకు తిలోదకాలిచ్చే అత్యంత హేయమైన చర్య

### డిసిసి అధికార ప్రతినిధి దాసరి ప్రవీణ్‌కుమార్ నేత



చిగురుమామిడి-మార్చి 26(మనంన్యూస్): రాహుల్ గాంధీపై వేటు ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు అని డిసిసి అధికార ప్రతినిధి దాసరి ప్రవీణ్‌కుమార్ నేత ఆదివారం పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిపక్షహోదాలో ఉన్న వ్యక్తిని ఓ చిన్న కారణం చూపి అనర్హత వేటు వేయడం సరికాదని, శిక్ష అమలుకావడానికి ముందే అనర్హతవేటు ప్రకటించడమేమిటని ప్రశ్నించారు.తక్షణమే రాహుల్ పై వేటు ఎత్తివేయాలని రాష్ట్రపతికి విజ్ఞప్తి చేశారు. ప్రపంచంలోని అత్యున్నత ప్రజాస్వామ్య వ్యవస్థ గల పార్లమెంట్‌లో సభ్యుడిగా ఉన్న వ్యక్తిపై చర్య తీసుకోవడం బిజేపి అసహనానికి నిదర్శనమన్నారు. రాహుల్‌గాంధీ నిర్వహించిన భారత్ జోడో యాత్ర సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి యావత్‌భారత దేశంలో వచ్చిన స్పందన చూసి బిజేపి శ్రేణులు ఓర్వలేకనే అతనిపై తప్పుడు కేసులు బనాయించి అనర్హతవేటు వేశారని అన్నారు. బిజేపి ప్రభుత్వ దుశ్చర్యను ప్రజాస్వామ్యవాదులు అందరూ ముక్త కంఠంతో ఖండించాలని పిలుపునిచ్చారు.

## ఆడబిడ్డలకు అండగా తెలంగాణ ప్రభుత్వం

### ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్



జగిత్యాల మార్చి 26 (మనం న్యూస్).ఆడబిడ్డల కు అండగా తెలంగాణ ప్రభుత్వం ఉంటుందని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు.జగిత్యాల పట్టణ ఎమ్మెల్యే క్వార్టర్స్ లోఆదివారం జగిత్యాల అర్బన్ మండలానికి చెందిన 10మంది ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా మంజూరైన 10 లక్షల విలువగల చెక్కులను,14 మంది లబ్ధి దారులకు సీఎం సహాయ నిది ద్వారా మంజూరైన 4 లక్షల విలువగల చెక్కులను ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల జీవితాల్లో మార్పు తెచ్చిన గొప్ప నాయకులు కేసిఆర్‌అనినియోజకవర్గం లో 25 వేల మందికి బీడీ కార్మికులకు బీడీ పెన్షన్ అందజేస్తున్నామని అన్నారు.49 వేల మంది రైతులకు రైతు బందు ఇస్తున్నామని తెలిపారు.10 వేల మందికి కళ్యాణ లక్ష్మి చెక్కులు అందజేశామని తెలిపారు.ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేలా చూస్తామని ప్రజలకు భరోసా ఇచ్చారు .ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మహేష్, పాక్స్ వైస్ చైర్మన్ శీలం సురేందర్,యూత్ అధ్యక్షులు శేకర్,సర్పంచ్ ప్రభాకర్,సర్పంచులు గంగాధర్,ప్రభాకర్,నాయకులు పట్టణ కార్యదర్శి ప్రశాంత్ రావు, నాయకులు ఆరే తిరుపతి,మహేష్,అర్ ఐ ఖాజిం అలి,తదితరులు పాల్గొన్నారు.

## రాములవారి కళ్యాణానికి తరలిరండి



వీణవంక-మార్చి26(మనం న్యూస్): మండలంలోని శ్రీరాములపేట గ్రామంలోని శ్రీ ఆంజనేయస్వామి వారి ఆలయంలో ఈ నెల 30 (గురువారం)రోజున శ్రీరామ నవమి సందర్భంగా జరుగబోయే శ్రీ సీతా రామచంద్రస్వామి కళ్యాణానికి గ్రామస్తులతో పాటు వేరువేరు ప్రాంతాల్లో ఉన్న గ్రామవాసులు పెద్ద ఎత్తున తరలివచ్చి కళ్యాణాన్ని తిలకించి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని గ్రామసర్పంచ్ కొల్లూరి సంధ్యబాపురావు, ఉపసర్పంచ్ బొబ్బల దామోదర్‌రెడ్డి లు కోరారు.

# స్నేహ మంటే ఇదేరా..

## జర్నలిస్టు కుటుంబానికి 72వేల ఆర్థిక సహాయం

### గొప్ప మనుసు చాటుకున్న చిన్ననాటి మిత్రులు



పెద్దపల్లి, మార్చి 26 (మనం ప్రతినిధి): చిన్ననాటి నుండి వాళ్లంతా స్నేహితులు..ఆడుతూ పాడుతూ కలిసి మెలిసి సంతోషంగా గడిపారు. పెరిగి పెద్దయ్యక కూడా వారి స్నేహం అలాగే కొనసాగింది. ఇంతలోనే విధి కాటేసి చిన్ననాటి మిత్రుడు జనగామ నిరంజన్ (50) మరణించడంతో ఆకుటుం బానికి తోటి స్నేహితులు మిత్రుడి కుటుం బానికి చేయూత నందించారు. పెద్దపల్లి పట్టణానికి చెందిన జనగామ నిరంజన్ గత కొంత కాలంగా అనారోగ్యంతో చికిత్స పొందుతూ ఇటీవల మృతి చెందాడు. మృతుని కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయి కష్టాలలో పడింది. చిన్ననాటి నుండి కలిసి మెలిసి ఉన్న నిరంజన్ స్నేహితులు చలించారు. మేమున్నామంటు చిన్ననాటి మిత్రులు గొప్ప మనుసు చాటుకున్నారు. నిరంజన్ కుటుంబాన్ని ఆదుకునేందుకు మిత్రులు ముందుకు వచ్చి నగదు జమచేసి రూ.72500లు కూడగట్టారు. అందులో కొంత నగదు రూ.40వేలు నిరంజన్ కుమార్తె పేరుమీద ఫిక్స్ డిపాజిట్ చేసి, మిగతా రూ.32500లు నగదు కుటుంబ సభ్యులకు ఆదివారం అందజేశారు. ఆపదలో మేమున్నామంటూ ముందుకు వచ్చిన చిన్ననాటి మిత్రుల ఔదార్యాన్ని పలువురు కొనియాడారు. మిత్రులు మోర మనోహర్, కల్వల శ్రీనివాస్, కాసర్ల క్రిష్ణమాచారి, మస్రత్, రవీందర్‌రెడ్డి, హనుమాన్‌ప్రసాద్ కలిసి ఆకుటంబ సభ్యులను ఓదార్చి ప్రగాడ సంతాపం వ్యక్తం చేశారు. సహకరించిన తోటి మిత్రులందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## బహిరంగ సభను విజయవంతం చేయండి

### పిల్లలమర్రి రవీందర్



జమ్మికుంట మార్చి26(మనం న్యూస్ ):నూతన పెన్షన్ విధానాన్ని నిరసిస్తూ సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో జమ్మికుంట లో భారీ బహిరంగ సభను మంగళవారం రోజు నిర్వహించనున్నట్లు సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ డివిజనల్ కార్యదర్శి పిల్లలమర్రి రవీందర్ తెలిపారు .ఆదివారం రోజు జమ్మికుంట లోని మజ్దూర్ యూనియన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైల్వే కార్మికులకు మరియు ఇతర కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని సౌత్‌సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో జమ్మికుంట రైల్వే స్టేషన్ ప్రాంగణం లో బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు . రైల్వే కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయ వంతం చేయాలని తెలిపారు .

## బిసికార్పోరేషన్ సబ్సిడి రుణాలు వెంటనే ఇవ్వాలి



వీణవంక-మార్చి 26(మనం న్యూస్): బిసికార్పోరేషన్ సబ్సిడి రుణాలు వెంటనే ఇ వ్వాలని మండల యువ మోర్చా నాయకులు మోర్తాల రఘువరణ్అన్నారు.ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ బిసికార్పోరేషన్ ద్వారా అందించే సబ్సిడి రుణాల కోసం దరఖాస్తు చేసుకున్నవారికి 9సంవత్సరాలు గడిచిన కూడా ఇప్పటివరకు ఇవ్వలేదని,ఈ రుణాలపై ఆధారపడే చిరువ్యాపారులు, నిరుద్యో గులు ఎప్పటినుండో ఎదురుచూస్తున్నారని, వారికి ఈ రుణాలతో స్వయంఉపాధి చేకూరుతుందని, జిల్లావ్యాప్తంగా 19వేలమంది ఈ రుణాల కోసం దరఖాస్తు చేసుకుంటే ఒక్కరికి కూడా రుణం మంజూరుచేయలేదనిఅన్నారు. అభ్యర్థులు జిల్లా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగినా ఎప్పుడు ఇస్తారో చెప్పడంలేదని, రాష్ట్రప్రభుత్వం వెంటనే స్పందించి అణగారిన బలహీనవర్గాలకు సబ్సిడి రుణాలు ఇచ్చి ఆదుకోవాలని కోరారు.

## సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేయాలి



ఇల్లందకుంట, మార్చి 26( మనం న్యూస్): అపర అయోధ్యగా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామ చంద్రస్వామి బ్రహ్మోత్స వాలను అత్యంత వైభవంగా నిర్వహించాలని బీసీ సంఘం మండల అధ్యక్షుడు మోత్కూ రు శ్రీనివాస్ అన్నారు.కొత్తపల్లి చౌరస్తా నుండి ఇల్లందకుంట దేవస్థానం వరకు స్ట్రీట్ లైట్లు మార్చాలని భక్తులకు ఇబ్బంది కలగకుండా లైటింగ్ ఏర్పాటు చేయాలని కోరారు. గత సంవత్సరం ఎదుర్కొన్న ఇ బ్బందులను పునరావృతం కాకుండా చూడాలని ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు చొరవ చూపాలని అన్నారు. దారి మళ్లింపులో అనేక ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఆర్ అండ్ బి అధికారులను గుర్తు చేశారు. ఆలయ చుట్టుప్రక్కల చెత్తాచెదారం లేకుండా చూడాలని కొత్తగా నిర్మించిన కాంప్లెక్స్ వెనకాల మరుగుదొడ్ల సమీపంలో గల చెత్తను తొలగించాలని కోరారు.

## ఆసరాపెన్షన్ల దరఖాస్తులు ఎప్పుడు?

### సైట్‌మూసివేసికూర్చున్న అధికారులు

### ఎన్నికలు వస్తేనే గుర్తుకువస్తాయా.?



వీణవంక-మార్చి26(మనంన్యూస్): ఆసరాపెన్షన్లకొరకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవడానికి తమ గ్రామంలో వందమంది,మండలంలో 2వేలమంది వరకు గత కొన్ని నెలలుగా ఎదురుచూస్తున్నారని మండలంలోని రెడ్డిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీనాయకుడు జున్నూతుల మధుకర్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 57సంవత్సరాలు పూర్తి చేసుకున్న ప్రతి ఒక్కరికి ఆసరాపెన్షన్ అందిస్తామని తెలంగాణ ప్రభుత్వం చెప్తుంటే దీనికి విరుద్ధంగా అధికారులు మీసేవా కేంద్రాల లోని ఆసరా సైట్ మూసివేసి కూర్చున్నారని అన్నారు. గత హుజురాబాద్ ఉప ఎన్నిక ముందు ఆసరా కొరకు దరఖాస్తులు స్వీకరించి మంజూరైన పెన్షన్లను గత సంవత్సరం సెప్టెంబర్ లో లబ్ధిదారులకు అందజేశారని,మరికొందరికి అర్హత ఉన్నా కూడా పెన్షన్లు మంజూరు చేయలేదని అన్నారు.ఇప్పటికైనా అధికారులు ఆసరా కొరకు అర్హత ఉన్న వారి నుండి దరఖాస్తులు తీసుకోవాలని,కేవలం పెన్షన్ల పైన మాత్రమే ఆధారపడి జీవనంసాగించే వారు వేలాదిమంది ఉన్నారని ఆవిషయం మర్చిపోరాదని హితవు పలికారు.

# బహుజనుల వ్యతిరేఖ విధానాలపై కేంద్రాన్ని నిలదీయాలి

## బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కోఆర్డినేటర్ కంచర్ల రవి

రాజన్న సిరిసిల్ల, మార్చి 26, (మనం న్యూస్): బహుజనుల వ్యతిరేఖ విధానాలపై కేంద్రాన్ని జాతీయ స్థాయిలో నిలదీయాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కోఆర్డినేటర్ కంచర్ల రవి అన్నారు. జన చైతన్య యాత్ర భాగంగా ఆదివారం సిరిసిల్ల పట్టణంలో సిపిఐఎంరాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ వీరయ్యను బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కోఆర్డినేటర్ కంచర్ల రవి గౌడ్ ఆధ్వర్యంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఉన్న దాదాపు 70 కోట్ల జనాభా లో బిసిల కులగణనను వెంటనే చేపట్టి, దేశవ్యాప్తంగా లేవనెత్తాలని, కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కమిటీ పక్షాన విజ్ఞప్తి చేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం బీసీలను చిన్న చూపు చూడడం తగదని, పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టడానికి జాతీయ స్థాయిలో సిపిఐఎం పార్టీ నుండి మద్దతు ఇవ్వాలని కోరారు. దేశవ్యాప్తంగా ఉన్న ప్రతిపక్షాలను కలుపుకొని జాతీయస్థాయిలో కేంద్ర ప్రభుత్వం చేస్తున్న బహుజనుల వ్యతిరేక విధానాలపై కేంద్ర ప్రభుత్వాన్ని జాతీయస్థాయిలో నిలదీయాలని, బీసీ జనగణమనను కేంద్ర ప్రభుత్వం వెంటనే చేపట్టేలా మద్దతు చేకూర్చాలని విజ్ఞప్తి చేశారు.దీనిపై వీరయ్య సానుకూలంగా స్పందించి, మద్దతు



తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం డివిజన్ ఇంచార్జ్ ఇల్లందుల ప్రకాష్, మండల అధ్యక్షుడు మట్ట నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# దెబ్బతిన్న పంటలను పరిశీలించిన ఎమ్మెల్యే సంజయ్



జగిత్యాల మార్చి 26 (మనం న్యూస్) జగిత్యాలఅర్బన్ మండలం మోతే గ్రామానికి చెందిన కౌలు రైతు సంగెం భూమయ్యకు చెందిన మొక్కజొన్న పంట ఇటీవల అకాల వర్షాలకు దెబ్బతిని పూర్తిగా నష్టపోగా ఆదివారం మొక్కజొన్న పంట ను ఎమ్మెల్యే దా.సంజయ్ కుమార్ పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వం అని రైతులు ధైర్యంగా ఉండాలని ముఖ్యమంత్రి కెసిఆర్ అకాల వర్షాల వల్ల జరిగిన పంట నష్టాన్ని పరిశీలించారని తెలిపారు. పంట నష్టాన్నికలెక్టర్ దృష్టికి కూడా తీసుకెళ్లానని తెలిపారు. రైతు భూమయ్య కి ఎమ్మెల్యే రూ.10 వేల ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మహేష్, రైతు సమితి అర్బన్ మండల కన్వీనర్ జంబర్తి శంకర్,మండల పార్టీ ఉప అధ్యక్షులు గంగాధర్, చంద్ర మౌళి,ఎస్సీ సెల్ అధ్యక్షులు ముత్తయ్య,గంగ మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

మల్లాపూర్ మార్చి 26 ( మనం న్యూస్ ) : మండలంలోని మొగిలిపేట గ్రామానికి చెందిన పోరండ్ల రాజన్న ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఆదివారం తన పంట పొలం వద్ద పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. రాజన్న తన ఇద్దరు కూతుళ్ళ వివాహానికి చేసిన అప్పులు తీరలేక తనకున్న భూమిని కూడా అమ్మేశాడని అయినా అప్పులు తీరకపోవడంతో జీవితంపై విరక్తి చెంది పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడని గ్రామస్తులు తెలిపారు.




# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన బిరెడ్డి కరుణాకర్ రెడ్డి



రామడుగు,మార్చి26( మనంన్యూస్)రామడుగు మండలం మోతే గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బండారు పరశురాములు గౌడ్ ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను ఆల్ ఇండియా రెడ్డి సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు బి రెడ్డి కరుణాకర్ రెడ్డి పరామర్శించారు.

# మైనార్టీ కార్పొరేషన్ లోన్లు డ్రాపద్ధతిలో ఎంపిక



Date:25-03-2023.

పత్రిక ప్రకటన

మెట్ పల్లి పట్టణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా, మెట్ పల్లి మున్సిపల్ ...దిలో ఉన్న Minority కార్పోరేషన కొరకు ఆన్ లైన్ లో అప్లయి చేసుకున్న వాళ్లు ...: 28-03-2023 న అందరి సమక్షంలో డ్రా పద్దతి లో ఎంపిక చేయడం జరుగుతుంది. ...ున దరఖాస్తు దారులు అందరు Municipal Office నందు 11.00a.m కు హాజరు ...లసినదిగా కోరుతున్నాము

Commissioner,

మెట్ పల్లి మార్చి 26 ( మనం న్యూస్ ) మైనార్టీ కార్పొరేషన్ లోన్ల ఎంపిక డ్రా పద్ధతిలో చేస్తామని మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మైనార్టీ లోన్ల కొరకు ఇప్పటికే ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న వారు ఈ నెల 28న ఉదయం 11 గంటలకు మున్సిపల్ కార్యాలయంలో హాజరు కావాలని తెలిపారు. అందరి సమక్షంలో లబ్ధిదారులను డ్రా పద్ధతిలో ఎంపిక చేస్తామని ఆయన తెలిపారు.

# ఘనంగా గణపతి హోమం



శంకరపట్నం మార్చి 26( మనం న్యూస్): శ్రీ అఖిల భారత అయ్యప్ప సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో సిరిసిల్ల బైపాస్ రోడ్ లోని శ్రీ అన్నపూర్ణేశ్వరి దేవాలయ ప్రాంగణంలో ఆదివారం శబరిమల మాజీ మెల్ శాంతి బ్రహ్మ శ్రీ ఏ కే సుదీర్ నంబూద్రిచే సామూహిక గణపతి హోమం, భగవతి పూజ కేరళ సంప్రదాయంలో పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వ్యవస్థపాక సభ్యులు జనగాం శ్రీనివాస్, తెలు శ్రీనివాస్, విగ్నేష్, రాజేందర్ కమిటీ సభ్యులు శంకరపట్నం మండలం తాడికల్ గ్రామస్తులు బండి స్వామి, శ్రీనివాస్, జనగాం ప్రభాకర్, బత్తిని శ్రీధర్,సాగర్, హరీష్, సుమన్ శాస్త్రి పాల్గొన్నారు.

# మానవత్వాన్ని చాటుకున్న రమేష్ గుప్తా




వెల్గటూర్, మార్చి 26(మనం న్యూస్):మండలంలోని అంబారిపేట గ్రామానికి చెందిన చెరుక సత్తయ్య కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మానసికంగా కుంగి పోయి అచేతన స్థితిలో ఉండడంతో వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి ని అదే గ్రామానికి చెందిన యాదవ హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షులు ఎలుక భగవాన్ యాదవ్ స్థానిక తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు సముద్రాల రమేష్ గుప్తా దృష్టి కి తీసుకు వెళ్లారు. యువకుని పరిస్థితి చూసి చలించి పోయారు. తక్షణమే అతనికి దుప్పటి,దుస్తులు 4 వేల రూపాయల విలువైన నిత్యావసర వస్తువులను అందించి, ప్రతి నెల నిత్యావసర సరుకులు అందజేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లెల సతీష్, గుమ్ముల రాజు, అరెల్లి రాజ్ కుమార్, బండారి శశి, రాంటెకి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# కురుమయువజన సంఘం మండల అధ్యక్షునిగా దంసాని రమేష్



ఇల్లందకుంట ,మార్చి26 (మనం న్యూస్): ఇల్లందకుంట మండల కురుమయువజన సంఘం అధ్యక్షునిగా దంసాని రమేష్ ను ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ తనపై నమ్మకం తో ఇచ్చిన అధ్యక్ష పదవి సంఘం యొక్క అభివృద్ధికి ఎల్లవేళలా తోడ్పడుతానని, యువకులను సమాజ సేవలో మమేకం చేస్తానని, సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టి పలువురి ప్రశంసలను పొందుతానని తెలియజేశారు. ఈ ఎన్నికలకు సజావుగా సాగడానికి కృషి చేసిన మాజీ అధ్యక్షులు ఏగుర్ల అంజిత్ ,పెద్ద రమేష్, పెద్ది శివ, అలాగే సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు .

# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



గంభీరావుపేట, మార్చి 26(మనం న్యూస్): గంభీరావుపేట మండలం గజ సింగవరం గ్రామంలో ఇరువురు లబ్ధిదారులకు ఆదివారం కళ్యాణ లక్ష్మి చెక్కులను గ్రామ సర్పంచ్ సుతారి బాలరాజ్ అందజేశారు .గ్రామానికి చెందిన బుచ్చి సరోజన చెరుకూరి బాల లక్ష్మి లకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా తెలంగాణ రాష్ట్రంలోని ముఖ్యమంత్రి కెసిఆర్ రాష్ట్రంలోని ప్రతి పేదింటి ఆడపడుచుల కళ నెరవేరుస్తున్నారని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు చెరుకూరు మల్లయ్య, నాయకులు రామ్ రెడ్డి, అశోక్ ,తదితరులు పాల్గొన్నారు.